వాస్తవం

డిజిటల్ పత్రిక

బుధవారం 18.11.2026

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ కాపీ

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి

26న హైదరాబాద్‌లో సంవిధాన్ రక్షా మార్చ్


పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నవంబరు 17 : 'ఓట్ బచావ్ – దేశ్ బచావ్' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26న టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సంవిధాన్ రక్షా మార్చ్ జరగనుంది. ఈ మార్చ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొననున్నారు. మంగళవారం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులతో జూమ్ ద్వారా సమావేశమైన మహేశ్‌గౌడ్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజ యవంతం చేయాలని వారికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంది రమ్మ బీమా పథకం, కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను ఓట్ రక్షకులుగా నియమించామని, వారు ఇక నుంచి ఆయా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

రామోజీ ఎవరికి అదర్శం?

తమకు కొమ్ముకాసే మీడియాలకు సాగిలపడుతూ మీకు మేం..మాకు మీరు అనే తరహాలో జనాల సొమ్మును అప్పనంగా దోచుకుంటున్నారు.ప్రజాస్వామ్యానికి పట్టిన అతిపెద్ద చీడ ఇలాంటి జర్నలిజమే.ఈ చీడను పెంచిపోషిస్తూ తమకు తోచినట్లుగా జనం ఏమనుకున్నా పర్వాలేదు...తాము మాత్రం ఇలాంటి పత్రికాధిపతులను స్వాతంత్య్ర సమరయోధులుగా కీర్తిస్తూ వారి చరిత్రను పాఠ్యాంశాలుగా పెట్టాలని,రాష్ట్ర పండుగలుగా జరుపుకోవాలని వీలైతే భారత రత్నలు ఇవ్వాలంటూ వేదికల మీద డిమాండ్ చేస్తున్న నేతల తీరు సిగ్గుచేటు.



ఏపీ సీఎం చంద్రబాబుకా? యావత్ పాత్రికేయులకా?



ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎందరో మహానుభావులు ఉండగా ఓ వ్యాపారి రామోజీరావు జన్మదినాన్ని రాష్ట్రం మొత్తం పండుగలా జరుపుకోవాలనే చంద్రబాబు నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా జనం మండిపడుతున్నారు. చంద్రబాబుకు ఇష్టమైన వ్యక్తి అయినంతమాత్రానా ఏకంగా ఓ వ్యాపారి జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు .అమరావతిలో మంగళవారం నిర్వహించిన రామోజీ రావు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతోపాటు ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ రావు జీవితం అందరికీ ఆదర్శం అని తెలుగు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. చంద్రబాబు సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అసలు రామోజీ రావు తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవ ఎంటి? ఆయన జీవితం ఎవరికి ఆదర్శం? అనే ప్రశ్నలు ఇప్పుడు వస్తున్నాయి.

7 లో

ఏళ్ల నాటి నిరీక్షణకు మోక్షం

పోలీసు ప్రమోషన్ల వివాదానికి తెర

డీజీపీ సీవీ ఆనంద్ సమీక్షలో కీలక నిర్ణయం

1991, 95, 96 బ్యాచ్‌లకు ఊరట

తొలిదశలో 54మంది డీఎస్పీలకు

అదనపు ఎస్పీ పదోన్నతులు



హైదరాబాద్, నవంబరు 17 : తెలంగాణ పోలీసుశాఖలో ఏళ్ల తరబడి నలుగుతున్న పోలీసు పదోన్న తుల సమస్యకు మంగళవారం డీజీపీ సీవీ ఆనంద్ నిర్వహించిన కీలక సమావేశంలో పరిష్కారం లభించింది. 1991, 95, 96బ్యాచ్‌లలో సబ్ ఇన్‌స్పెక్టర్లుగా (ఎస్ఐ) సర్వీసులో చేరిన వారిలో కొందరు ఇప్పటికే ఎస్పీలుగా, అదనపు ఎస్పీలుగా కొనసాగుతుండగా.. మెజార్టీ అధికారులు మాత్రం వివిధ కారణాలతో డీఎస్పీలుగానే ఉండిపోయారు. తమ బ్యాచ్‌మేట్లకు సెల్యూట్ కొట్టలేని నిస్సహాయ స్థితిలో వారు ఆవేదన చెందుతున్నారు.గతంలో సీవీ ఆనంద్ హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్నప్పుడే ఈ సమస్యపై దృష్టి సారించగా, డీజీపీగా బాధ్యతలు చేపట్టాక దీనిని ఓ కొలిక్కి తెచ్చారు. మంగ ళవారం డీజీపీ కార్యాలయంలో వరంగల్ రేంజ్, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్ సిటీకి చెందిన డీఎస్పీలతో ఆయన సమావేశమయ్యారు. సీనియారిటీ, రిజర్వేషన్ రోస్టర్, ఖాళీలు, ప్రమోషన్ల అర్హతలపై చర్చించారు. సుదీర్ఘ కోర్టు వ్యాజ్యాల కారణంగా అర్హులైన అధికారుల కెరీర్ నష్టపోకుండా చూడటమే లక్ష్యంగా ఈ భేటీ జరిగిందని తెలిపారు. ప్రమోషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 74ను సవాల్ చేస్తూ కొందరు ఎస్ఐలు న్యాయస్థానాల్లో కేసులు వేయడంతో, ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కాంతారావు కమిటీని నియమించిందని గుర్తు చేశారు. కమిటీ నివేదిక, నిబంధనలు పరిశీలించి అందరి ఆమోదంతో పదోన్నతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని వివరించారు. 1991, 95, 96 బ్యాచ్‌లకు సంబంధించి రూపొందించిన ప్రమోషన్ ప్యానెల్ ప్రకారం తొలిదశలో 54మంది అదనపు ఎస్పీ పోస్టులు అందుబాటులో ఉన్నాయని, వచ్చే ఏడాది ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి వస్తాయని డీజీపీ వెల్లడించారు. అలాగే, ఎలాంటి వివాదాలు లేవని 12నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులను ప్రస్తుతం భర్తీ చేస్తామని, తదుపరి దశలో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులు ఈ ప్యానెల్ ఏడాదికి కేటాయిస్తామని పేర్కొన్నారు. భేటీకి హాజరైన పోలీసు అధికారుల సమ్మతి పత్రం తీసుకుని, ఏకాభిప్రాయ ప్యానెల్‌ను సీఎం రేవంత్ రెడ్డికి నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలి

రైతులు, ప్రజలను సత్వరం ఆదుకోవాలి

ఎకరాకు 10 వేల పరిహారం ఇవ్వాలి

వడ్ల కొనుగోలుపై విధివిధానాలు ఖరారు చేయాలి : హరీశ్‌రావు



8లో..

మీడియాపై అధ్యయనానికి కమిషన్ వేయాలి

జర్నలిస్టుల అర్హతా ప్రమాణాలను పేర్కొనాలి

- ఎవరు జర్నలిస్టో? తేలిన తర్వాతనే ఇండ్ల జాగలు ఇవ్వాలి
- ఇప్పటికే రెండు మూడు చోట్ల ఇండ్ల స్థలాలు కాజేసిన వైనం
- సగం మంది నాన్ జర్నలిస్టుల చేతిలో అక్రిడేషన్ కార్డులు
- సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణా రెడ్డి డిమాండ్



హైదరాబాద్ : మీడియాలో వచ్చిన పెను మార్పులు, సోషల్ మీడియా విస్తరణ నేపథ్యంలో మీడియా, జర్నలిస్టులకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేసేందుకు తెలంగాణలో మీడియా కమిషన్‌ను ఏర్పాటుచేయాలని సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళ వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియా దూసుకుపోతున్న తరుణం లో అనేక వర్గాలు ఇప్పటికే జర్నలిస్టులుగా చేరిపోయారని, ఇందులో అసలు జర్నలిస్టులు ఎవరో? వారికి ఉన్న అర్హత ప్రమాణాలేంటో ప్రభుత్వం వద్ద ఇప్పటికీ స్పష్టమైన విధానమేమీ లేదన్నారు.అన్ని రోగాలకు ఓకటే మందు అన్నట్లు ప్రతీ విషయానికి అక్రిడేషన్‌తో ముడిపెడుతున్నారని, దీంతో అక్రిడేషన్ అనేది అంగడి సరుకుగా మారిపోయిందని విమర్శించారు. అక్రిడేషన్ ఉంటే ఇండ్ల జాగలు వస్తాయని,ఇతర ప్రభుత్వ పథకాలు అందుతాయనే ఉద్దేశ్యంతో అనేక మంది నాన్ జర్నలిస్టులు అక్రిడేషన్లు కొనుగోలు చేసి జర్నలిస్టులుగా అవతారమెత్తారని ఇప్పుడు వారందరికి అక్రిడేషన్ ఉందికనుక ఇండ్ల జాగలు ఇస్తారా? అని ప్రశ్నించారు. ఎన్నో ఏండ్లుగా జర్నలిజాన్నే నమ్ముకుని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నిజమైన పాత్రికేయులకు ఇప్పటివరకూ ఎలాంటి ఇండ్ల జాగలు దక్కలేదని ఆవేద వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారికి న్యాయం చేయాలంటే వెంటనే ప్రభుత్వం మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేసి జర్నలి స్టుల అర్హతా ప్రమాణాలకు చట్ట బద్ధత తేవాల న్నారు.అసలు రాష్ట్రంలో ఎంతమంది జర్నలిస్టులు ఉన్నారు? వారికి ఉన్న విద్యార్హత ఏంటి? వారు ఇంతకు ముందు ఇండ్ల జాగలు పొందారా? వారు ఏ మీడియాలో పనిచేస్తున్నారు? పని చేసే మీడియా నిర్వాహకులు ఎవరు? వారికి ఉన్న విద్యార్హత ఏంటి? వారు జర్నలిస్టులేనా? ఇలా అనేక ప్రశ్నలకు ఇప్పటికై నా ప్రభుత్వం వద్ద సరియైన సమాధానం ఉండాల న్నారు.ఈ విషయంలో స్పష్టత రానంత వరకూ ప్రభుత్వం నుంచి జర్నలిస్టుల కోసం ఏ ముందు అడుగు పడినా అది అనర్హులకే ప్రయోజనకారిగా మారుతుందని ఈ విషయాన్ని ప్రభుత్వం గమనం లోకి తీసుకోవాలన్నారు. జర్నలిజంలో చోటుచేసుకుం టున్న మార్పులపైన అధ్యయనం చేయడానికి మీడి యా కమిషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ మేధావులు,జర్నలిస్టు సంఘాలు,సీనియర్ పాత్రికే యుల నుంచి వస్తున్న నేపథ్యంలో వెంటనే ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయాలని కృష్ణా రెడ్డి ప్రభుత్వా న్ని కోరారు. ఈ విషయంపైన రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు,వివిధ మేధావి వర్గాలతోపాటు రాజకీయ నాయకుల మద్దతు కూడగడతామని మానసాని కృష్ణా రెడ్డి తెలిపారు.అర్హులైన జర్నలిస్టులకు ఇప్పటికైనా న్యాయం జరగాలన్నదే తమ ఆశయమని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేయడం

బీఆర్ఎస్ నాయకులకే అలవాటు

నక్కలపల్లిలో రైతుల సమస్యను రాజకీయం చేయొద్దు
యువ నాయకుడు శ్రావణ్ రెడ్డి

వాస్తవం : చెన్నూర్

కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో రైతులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజకీయం చేస్తూ మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ సర్పంచ్ చేస్తున్న ప్రచారాలను యువ నాయకుడు శ్రావణ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం బీఆర్ఎస్ నాయకులకే అలవాటని, కాంగ్రెస్ నాయకులు ఎలాంటి ప్రభుత్వ భూములను కబ్జా చేయలేదని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని సర్పంచ్‌ను నిలదీశారు.ఇదిలా ఉండగా, నక్కలపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న ప్రభుత్వ బోరుపై సుమారు 20 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. అయితే ఆ ప్రభుత్వ బోరుకు కేవలం 20 మీటర్ల దూరంలో గ్రామ సర్పంచ్ మరో నాలుగు కుటుంబాలతో కలిసి ప్రైవేట్ బోరు వేయడానికి ప్రయత్నించడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసి అడ్డుకున్నారు. కొత్తగా బోరు వేయడం వల్ల ఇప్పటికే ఉన్న ప్రభుత్వ బోరులో నీటి మట్టం తగ్గి, దానిపై ఆధారపడుతున్న 20



కుటుంబాలకు తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై బాధిత 20 కుటుంబాల సభ్యులు కోటపల్లి మండల తహసీల్దార్ (ఎమ్మార్వో)కు వినతిపత్రం అందజేసి, ప్రజలకు ఉపయోగపడుతున్న ప్రభుత్వ బోరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రైవేట్ బోరు పనులను నిలిపివేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొని గ్రామ ప్రజల నీటి సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని, అసత్య ప్రచారాలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని యువ నాయకుడు శ్రావణ్ రెడ్డి స్పష్టం చేశారు.

సంక్షిప్త సమాచారం

ఎల్‌నినోపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహశీల్దార్ ఆంజనేయులు



వాస్తవం : మనోహరాబాద్:

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఆంజనేయులు సూచించారు.మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ నూకల రాము అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ ఆంజనేయులు ఎల్‌నినో ప్రభావం,దాని పరిణామాలపై గ్రామస్థులకు వివరించారు.ఈ ప్రభావం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,పరిస్థితులకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గ్రామస్థులకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు ముందస్తు అప్రమత్తతపై అవగాహన కల్పించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు,గ్రామ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ల పంపిణీ సరే..

ఆసరా పింఛన్ల సంగతేంటి?

ఏళ్లుగా వృద్ధాప్య పింఛన్ల కోసం ఎదురుచూపులు..
ప్రభుత్వం స్పందించాలని వృద్ధుల విజ్ఞప్తి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట:

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచుల చేతుల మీదుగా నిర్వహించారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఎంపీడీవో సత్తయ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వికలాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు వివిధ కేటగిరీలకు సంబంధించిన పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు.అయితే గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగా వృద్ధాప్య ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అనేకమంది వృద్ధులు నేటికీ పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. చేయూత పింఛన్ల పంపిణీ జరుగుతున్నప్పటికీ, కొత్త వృద్ధాప్య పింఛన్ల మంజూరుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన స్పందన లేకపోవడంతో వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వయోభారంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ,



ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వృద్ధులు పింఛన్ వస్తుందనే ఆశతో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పింఛన్ అందకుండానే కొందరు వృద్ధులు కన్నుమూసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మానవతా దృక్పథంతో స్పందించి కొత్త వృద్ధాప్య ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని వృద్ధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త పింఛన్లతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం

సర్పంచ్ ఠాకూర్ మోతిభాయి లక్ష్మణ్ సింగ్



వాస్తవం : మనోహరాబాద్:

ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్లతో పర్కిబండ,తుపాకులపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసింది.మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పర్కిబండ గ్రామ సర్పంచ్ ఠాకూర్ మోతిభాయి లక్ష్మణ్ సింగ్,ఉపసర్పంచ్ నిమ్మల మహేష్ లు పాలకవర్గ సభ్యులతో కలిసి నూతనంగా పింఛన్లు మంజూరైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ మోతిబోయి లక్ష్మణ్ సింగ్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూల జ్యోతి రమేష్,పెగడ నరహరి,సంజీవని భాస్కర్ గౌడ్,నిమ్మల మౌనిక మల్లేష్,రేషన్ డీలర్ ఎల్లంకి మధుసూధన్ గౌడ్,మాజీ సర్పంచ్ బుర్రి కైతయ్య, మంచి సాయికుమార్,నవీన్,యాదగిరి,గణేష్,సంతోష్ రెడ్డి,నగేష్,మధు,వెంకటేష్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉన్నత విద్యలో రాణింపు

ఎల్ఎల్బీ పట్టా పొందిన సింగరేణి కన్వీన్స్ డ్రైవర్ చింతల సాయికుమార్‌కు ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ అభినందనలు

వాస్తవం : గోదావరిఖని

సింగరేణి సంస్థలో కన్వీన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ న్యాయశాస్త్రంలో ఎల్ఎల్బీ పట్టా సాధించిన చింతల సాయికుమార్‌ను ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ అభినందించారు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఉన్నత విద్యను అభ్యసించి న్యాయశాస్త్రంలో పట్టా పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా ఉద్యోగ బాధ్యతలు వ్యక్తిగత పనుల మధ్య చదువుకు సమయం కేటాయించడం సవాలుతో కూడుకున్న విషయమని అయినప్పటికీ పట్టుదల క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని జీఎం పేర్కొన్నారు. విద్యకు వయస్సు ఉద్యోగం అడ్డంకులు కావని ఆసక్తి కృషి ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని సాయికుమార్ నిరూపించారని అన్నారు.సింగరేణిలో



విధులు నిర్వహిస్తూ న్యాయశాస్త్రంలో పట్టా సాధించడం తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చింతల సాయికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఉద్యోగ బాధ్యతలతో పాటు విద్యాభ్యాసానికి ప్రాధాన్యతనిస్తూ ఎల్ఎల్బీ పట్టా సాధించిన సాయికుమార్‌ను పలువురు ఉద్యోగులు, సహచరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కార్పొరేట్ జిఎం రవికుమార్ ఎన్ ఓ టు జి ఎం చంద్రశేఖర్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీరావు పర్సనల్ మేనేజర్ తిరుపతి ఆర్జీవన్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంద్ల ఓదెలు డ్రైవర్లు అభినందనలు తెలిపారు.

క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం



వాస్తవం : వలిగొండ

యువతకు క్రీడాలతో స్నేహాభావం, ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి శోభారానిఅన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తుమ్మల రాం రెడ్డి వసంతల జ్ఞాపకార్థం నిర్వహించిన కబడ్డీ క్రీడాలను ఆమె ప్రారంభించి క్రీడాలలో పాల్గొని కబడ్డీ ఆట ఆడి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని, క్రీడాకారులు క్రమ శిక్షణ, పట్టుదల, అంకితభావంతో ముందుకు సాగాలనిసూచించారు.క్రీడాలలో గెలుపు ఓటములు సహజం అని, క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎంఈఓ భాస్కర్, ధనుంజయ్, రసూల్, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా లక్ష్యం

అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో నమోదు చేసుకోవాలి

రామగుండం మేయర్ మహంకాళి స్వామి

వాస్తవం : గోదావరిఖని

ప్రజల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు మంగళవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కుటుంబంలో బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆ కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ. 5 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో చేరేందుకు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించడం విశేషమన్నారు.ఒక కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలబడటమే నిజమైన సంక్షేమమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గొప్ప సంకల్పంతో తీసుకొచ్చిన ఈ పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు అవగాహన లేక ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకాన్ని కోల్పోకూడదని నమోదు సమయంలో ఆధార్ కుటుంబ సభ్యుల వివరాలు నామినీ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు సామాజిక మాధ్యమాల ద్వారా కూడా పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో రామగుండం నగరంలో రూ.వెయ్యి కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సైతం ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రతిష్టాత్మక సామాజిక భద్రతా పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. డేటా నమోదు సక్రమంగా జరగకపోతే అర్హులు పథకం ప్రయోజనాలు కోల్పోయే ప్రమాదం ఉందని తద్వారా ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం



నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ పథకం విధివిధానాలను వివరించారు కుటుంబంలో సంపాదించే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉంటే ఈ బీమా పథకానికి అర్హులని తెలిపారు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీనే వయస్సు నిర్ధారణకు ప్రామాణికంగా తీసుకుంటారని చెప్పారు రేషన్ కార్డు లేకపోయినా ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఇటీవల సేకరించిన జనగణన--2026 డేటా అందుబాటులో ఉన్న నేపథ్యంలో అవసరమైన అదనపు వివరాలను నగర పాలక సంస్థ సిబ్బంది సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని వివరించారు ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం అమలు విధానం అర్హతలు నమోదు ప్రక్రి యపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలని కవితతో పాటు పలువురు కార్పొరేటర్లు నగర పా లక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి ఇన్‌చార్జ్ ఏసీపీ నవీన్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కన్నీళ్లు తుడవడమే

ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం

మంత్రి వివేక్ వెంకటస్వామి

మందమర్రి పట్టణంలో డబుల్ బెడ్ రూవమ్‌లకు మరో 6ఎకరాల భూమి కేటాయింపు

వాస్తవం : మందమర్రి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గద్దె రాగడిలోని ఎన్‌వీఆర్ గార్డెన్‌లో క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలు, మందమర్రి మండల పరిధిలోని లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై ..లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా కొత్త పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుపేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేస్తోందని, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని పేర్కొన్నారు.పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని వివరించారు. పార్టీలు చూడకుండా పేదరికాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, దీపావళి నాటికి రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, రానున్న మూడేళ్లలో మరో రెండు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.800 కోట్ల పనులు

చెన్నూరు నియోజకవర్గంలో సుమారు రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నా





యని మంత్రి వెల్లడించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రూ.100 కోట్ల అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామని, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరులో 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, మందమర్రిలో మరో 50 పడకల ఆసు పత్రిని నిర్మిస్తామని చెప్పారు. మందమర్రి ఏజెన్సీ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న సమ స్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆరు ఎకరా ల భూమిని కేటాయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.కొత్త బొగ్గు గనుల వేలంలో గత ప్రభుత్వం పాల్గొనకపో వడం వల్ల ఈ ప్రాంతానికి కొత్త గనులు రాలేదని, ప్రస్తు తం ఆర్కే ఓసీలో కొత్త బొగ్గు గని రాబోతోం దని తెలిపారు. దీంతో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గోదావరి పుష్కరాల కోసం రూ.70 కోట్లతో ఏర్పాట్లు చేస్తున్నామని, బొక్కలగుట్ట, అందుగులపేట, సంద్రులపల్లె, పులిమడుగు గ్రామా ల్లో కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యా యని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో రూ.80 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రం పై ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉండే అవ కాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని, తాగునీరు, సాగునీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. విద్యుత్ వినియోగం 33 శాతం పెరిగిందని పేర్కొంటూ, కరోనా సమయంలో ఎదుర్కొన్న సవాళ్ల మాదిరిగానే ఎల్‌నినో కారణంగా వచ్చే కరువు పరిస్థితులను కూడా సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.పేదల సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనతో చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.



ఇంటర్ బోర్డ్ రద్దుతో

కార్పొరేట్ యాజమాన్యాలకులకే మేలు

విద్యారంగంలో సంస్కరణలపై ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

విద్యార్థి సంఘాలు అధ్యాపక సంఘాలతో చర్చలు జరపాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

వాస్తవం : మేడిపల్లి :

ఇంటర్ బోర్డు రద్దు చేస్తూ పాఠశాల విద్యలో విలీనం వల్ల ప్రభుత్వ విద్య కంటే ప్రైవేట్ విద్య బలోపేతం అవుతుందని, రేవంత్ రెడ్డి హడావుడి నిర్ణయాలు మానుకోవాలని,తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో తీసుకువస్తున్న సంస్కరణలపై విద్యా శాఖ మంత్రి , సీఎం రేవంత్ రెడ్డి అన్ని విద్యా ర్థి సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు, ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాలతో సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణ నిర్వహించాలని, రాష్ట్రంలో విద్యారంగం పై ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోను ఎన్నికల మ్యానిఫెస్టో లో మండలానికో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి నేడు ఇంటర్ బోర్డును రద్దు చేసి పాఠశాల విద్యలో విలీనం చేస్తున్నట్లు హఠాత్తుగా ఎలాంటి అభిప్రాయాలు చర్చ లేకుండా ప్రకటించడం వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారనీ కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు జరిగే విధంగా ఈ నిర్ణయం ఉన్నదని,9,10 తరగతులకు కళాశాలల్లో అనుమతులు ఇస్తే ప్రైవేట్ కార్పొరేట్ ను ప్రోత్సహించినట్టేనని, దీనిపై పునర్ సమీక్ష చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఇంటర్ విద్య పాఠశాల విద్యలో విలీన ప్రక్రియపై ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ సమావేశానికి మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పాఠశాల విద్యా గందరగోళంగా ఉందని సరిపడ తరగతి గదులు,మౌలిక సదుపాయాలు లేవని ఇప్పుడు పాఠశాల విద్యలో ఇంటర్ ను విలీనం చేయడం వల్ల సమస్యలు పెరిగే అవకాశం ఉందని,ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడం ద్వారా ఉన్న ప్రభుత్వ కళాశాల భవనాల్లో ఏ విద్య ఉంటుంది? ప్రభుత్వ పాఠశాలల్లో ఏ విధంగా ఇంటర్ తరగతుల నిర్వహణ చేస్తారు? ఒకే చోట 1నుండి 12వ తరగతి వరకు తరగతుల నిర్వహణ కాబట్టి బోధన సిబ్బంది అర్హతలు ఎలా ఉండాలి ఈ విధానం హడావుడిగా తీసుకోవడం ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ వారికి మేలు జరుగుతుందని తప్ప ప్రభుత్వ విద్యకు నష్టం జరిగే అవకాశం ఉందని, ఓ వైపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు ఏ విధంగా ఉంటుంది వీటి ఏర్పాటు ద్వారా ఇప్పుడు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లకు నిర్వహణ ఏంటి అనే సందేహాలు విద్యార్థుల్లో వారి తల్లితండ్రుల్లో నెలకొందని వాటిపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని,తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్ట్ లో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి,బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు, ప్రభుత్వ విద్య బలోపేతం పై అనేక మంచి విధానాలను విద్యా కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన ప్రభుత్వం రిపోర్ట్ ను పెండింగ్ లో పెట్టి నిరక్ష్యం చేస్తుందని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం, ప్రైవేట్ విద్యను అరికట్టడానికి సీఎం చర్యలు తీసుకోవాలని, మూడేళ్లుగా విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా విద్యార్థి సంఘాలకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా చర్చించకుండా నిర్లక్ష్యం చేశారని, తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యల పరిష్కారం కృషి చేస్తూ, విద్యారంగంలో తీసుకు వచ్చే సంస్కరణలపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యావేత్తలతో, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలతో చర్చించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన మండలి అధ్యక్షులు సాయిని నవీన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, హరీష్, అన్వర్, నాయకులు రాంచరణ్, దుర్గాప్రసాద్, అమర్, శ్రీకాంత్, సిద్దు, మహేష్, అరవింద్, సాయి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త సమాచారం

శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం 3.69 లక్షలు



వాస్తవం : బెజ్జంకి

బెజ్జంకి మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం 3.69 లక్షలు సమకూరాయి. మంగళవారం శ్రీ స్వామి వారి హుండీలు విప్పి లెక్కించడం జరిగింది. రూ 3,69,846/- రూపాయల ఆదాయం హుండీ ద్వారా సమకూరాయి. డబ్బులు దేవాలయ బ్యాంక్ అకౌంట్ నందు జమ చేయడమైనది. ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ కార్య నిర్వహణ అధికారి .శ్రీధర్ రెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ శేషం మధుసూదనాచార్యులు,శేషం శ్రీవాత్సవ్, జూనియర్ అసిస్టెంట్ సునీత, శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ పోలీస్ శాఖ,బ్యాంక్ అధికారులు, శ్రీ లలితా పారాయణ సభ్యులు బెజ్జంకి గ్రామస్తులు, దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



వాస్తవం : ముధోల్

మండల కేంద్రమైన ముధోల్లోని కొలీ గల్లీలో అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు కందోల్ల గంగవ్వ, కందోల్ల అనిత, జింకొల్ల పండరీ, జింకొల్ల ఎర్రన్న కుటుంబాలను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ అన్ని విధాలా అండగా ఉండి ఆదుకునేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు కోరిపోతన్న, నాయకుడు ధర్మపురి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందిస్తాం

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

వాస్తవం : ముధోల్

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా కృషి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలో కొత్తగా మంజూరైన 486 చేయూత పెన్షన్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను మంగళవారం మండల కేంద్రమైన ముధోల్లోని డీలక్స్ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్ అనేది వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేదలకు ఎంతో ముఖ్యమైన ఆర్థిక ఆసరా అని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ అందని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అర్హులైన వారికి పథకాల ప్రయోజనాలు అందించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. అదేవిధంగా గూడు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను సైతం అందజేశారు. నిరుపేదలకు సొంతంగా పక్కా ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సహకారంతో పక్కా గృహాలు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మండలంలో 486 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు కావడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి, మండల ప్రత్యేక అధికారి బట్టేకర్ లక్ష్మణ్, ఎంపీడీవో లవకుమార్, ఎంపీవో శివకుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లెడ కిష్టయ్య, స్థానిక నాయకులు ఎజాజోద్దీన్, రావుల శ్రీనివాస్, రామచందర్ రెడ్డి, అరిఫోద్దీన్, గంగాధర్, ఆత్మస్వరూప్, ధూమనాక్, సర్వేశ్, కరిపే రమేష్, మెత్రి నారాయణ, మౌనిక మహేందర్ రెడ్డి, అప్పలరాజు, లక్ష్మీ గంగాధర్, రుచిత దిగంబర్, జయశ్రీ కాంతారావు, శ్రావణి గంగాశేకర్, అనురాధ గణేష్ యాదవ్, సర్దార్ కునాల్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, ఆత్మ డైరెక్టర్ కిషన్ పతంగే, నాయకులు ప్రేమనాథ్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, ఉపసర్పంచులు శివరాజ్ పటేల్, సాయినాథ్ గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రామనాథ్, నాయకులు సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, సప్పటోళ్ల పోతన్న, లబ్ధిదారులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







నకిలీ వెండి వర్క్ తయారీ కేంద్రాలపై

టాస్క్‌ఫోర్స్ దాడులు

నాలుగు యూనిట్లు పట్టివేత.. భారీగా అల్యూమినియం వర్క్, కల్తీ పదార్థాలు స్వాధీనం

వాస్తవం : రాజేంద్రనగర్

మీరు ఎప్పుడైనా స్వీట్ షాప్‌లలో కాజు కట్లి, ఛమ్ ఛమ్, కాజు రోల్స్ తిన్నారా.. ఎందుకంటే ఆ స్వీట్లపై జిగేల్ మనిపిస్తూ మెరుస్తున్న పూత వెండిది అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఎందుకంటే వెండి స్థానంలో అల్యూమినియంను వాడుతూ కొంతమంది కంత్రీగాళ్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తాజాగా స్వచ్ఛమైన వెండి వర్క్ పేరుతో అల్యూమినియం వర్క్ తయారు చేసి విక్రయిస్తున్న అక్రమ తయారీ కేంద్రాలపై హైదరాబాద్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరడా ఝళిపించారు. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో సిపి మహేష్ భగవత్ మీడియాకు వివరిస్తూ... విశ్వసనీయ సమాచారంతో చార్మినార్ పరిసర ప్రాంతాలతో పాటు ఫలక్‌నుమాలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా నాలుగు అక్రమ అల్యూమినియం పూతల తయారీ యూనిట్లను గుర్తించడం జరిగింది. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నకిలీ వెండి వర్క్, అల్యూమినియం రేకులు, కల్తీ పదార్థాలు, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నవంబర్ 17న కమిషనర్ టాస్క్‌ఫోర్స్ బృందం స్థానిక పోలీసులతో కలిసి ఈ దాడులు నిర్వహించింది. చార్మినార్‌లోని మక్కా మసీదు సమీపంలో ఉన్న ఇత్తెహాద్ వర్క్ షాప్, పంచ్ మొహల్లాలోని యూటీసీ సిల్వర్ లీఫ్స్, చార్మినార్ బస్‌స్టాప్ ఎదురుగా ఉన్న ఎం.ఏ. మెట్రో వర్క్ షాప్‌తో పాటు ఫలక్‌నుమాలోని ఆచిరెడ్డి నగర్, బీబీకాచష్మా ప్రాంతంలోని తారా యూనిట్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ నాలుగు యూనిట్ల నిర్వాహకులుగా మహమ్మద్ అక్బర్ (45), మహమ్మద్ వలీ ఉద్దీన్ (62), మహమ్మద్ షరీఫ్ (60), మహమ్మద్ జలీల్ ఖాన్ (47) లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరు అసలైన వెండికి బదులుగా తక్కువ ధరకు లభించే అల్యూమినియంతో నకిలీ వర్క్, వెండి రేకులు తయారు చేసి విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.



భారీగా కల్తీ పదార్థాలు స్వాధీనం

పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 49 బండిళ్ల నకిలీ వెండి వర్క్, సుమారు 10 కిలోల అల్యూమినియం ఫ్లేక్స్, ఇతర ప్యాకెట్లలో ఉన్న ఫ్లేక్స్, ఒక కిలో నకిలీ వెండి పూత కలిగిన చక్కెర బిళ్లలు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 30 కిలోల వరకు కివామ్, 50 కిలోల పొగాకు, టాల్కమ్ పౌడర్ ఉన్నాయి. అంతేకాకుండా పాన్ చట్నీ బాటిళ్లు, గ్లూకోజ్, సుమారు 40 కిలోల మొక్కజొన్న పిండి, జంతు చర్మంతో తయారు చేసిన షీట్ల పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. మిఠాయిలు,

బేకరీలు, పాన్ దుకాణాలకు సరఫరా

పండుగల సమయంలో డిమాండ్ పెరుగుతుండటంతో ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో ముడిసరుకు ఈ ముఠా తెప్పిస్తుంది. తెలంగాణలోని పలు మిఠాయి దుకాణాలు, బేకరీలు, పాన్ షాపులకు మీరు సరఫరా చేస్తారు. సరైన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండానే ఈ తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ ఘటనకు సంబంధించి చార్మినార్, హుస్సేనీ ఆలం, మొగల్ పుర, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయాయని సిపి వెల్లడించారు. సిపి మహేష్ భగవత్ పర్యవేక్షణలో కమిషనర్ టాస్క్ ఫోర్స్ డిసిపి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నేతృత్వంలో ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ గౌడ్, ఎస్సైలు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

రాష్ట్ర పెరిక కుల సంఘం

పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బత్తుల రమేష్



వాస్తవం : రామగిరి:

తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన బత్తుల రమేష్ నియమితులయ్యారు. మంగళ వారం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం ఆయన నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా బత్తుల రమేష్ మా ట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని ఐక్యతతో ముందుకు సాగుతానని, పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మద్ద లింగన్న,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందుల సదానందం, రామగిరి మండల అధ్యక్షుడు ఉగ్గే కుమార్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జోగిపేటమార్కెట్ కమిటీ చైర్మన్‌గా సురేందర్ గౌడ్



వాస్తవం : అందోల్

పెట్టకేలకు జోగిపేట మార్కెట్ కమిటీకమిటీ చైర్మన్‌గా ఎస్ సురేందర్ గౌడ్ నియామకం దాదాపు ఖారారైనట్లు తెలిసింది. గత కొద్ది రోజులుగా ఉత్కంఠ రేపిన చైర్మన్ పదవి పై సంగారెడ్డిలోని మంత్రి కార్యాలయంలో సోమవారంఈ విషయంపై మంత్రి ముఖ్య నా యకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కృషి చేస్తున్న జోగిపేట మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్‌ని నియామకంపై ఆయన ముఖ్య నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీంతో ఎన్నో రోజులుగా మార్కెట్ పదవిపై పైరవీలు చేసిన నాయకుల మధ్య ఉత్కంఠకు తిరగబడింది. త్వరలోనే అధికారికంగా ప్రకటించి ప్రమాణ స్వీకారం చేస్తారని చేసింది. ఈ విషయమై మంత్రి దామోదర్ నరసింహ డైరెక్టర్‌ల పదవుల కోసం పార్టీ కోసం పనిచేసిన వారి పేర్లను ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది.

గుండెపోటుకు గురైన కార్మిక నాయకుడు

గుంపుల రవికి పరామర్శ



వాస్తవం : రామగిరి:

ఇటీవల గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం కమాన్‌పూర్ మండల అధ్యక్షులు గుంపుల రవిని ఆ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి మర్యాదపూర్వకంగా పరామర్శించారు.రవి నివాసానికి వెళ్లిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని,ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, కుమ్మం లక్ష్మీనారాయణ,బైరి శంకర్, ఇటికాల సుధాకర్,మామిడి కుమార్,గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఐదవ వసంతంలోకి రామగుండం ప్రెస్ క్లబ్

ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని నూతనొత్తేజంతో ముందుకు

రామగుండం ప్రెస్ క్లబ్‌కు అభినందనలు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు

వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రెస్ క్లబ్ 2022 నవంబర్ 17న పురుడుపోసుకుని నేటితో 4 వసంతాలు పూర్తయి 5వ వసంతంలోకి ఆడుగెడుతున్న శుభసందర్భంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లు జయంతోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం స్థానిక శ్రీనగర్ కాలనీ, టీవీఎస్ షోరూం భవనంలో గల రామగుండం ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయంలో క్లబ్ 5వ వార్షికోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యులు, అతిథుల సమక్షంలో కేకు కట్ చేయడం జరిగింది. ఈ సందర్భముగా ముఖ్య అతిథులు ఏఐటీయూసీ నాయకులు చంద్రశేఖర్, తిరుమల, అబ్దుల్ కరీం, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లయ్య పాల్గొన్నారు. క్లబ్ ముఖ్యులు దుర్గం నాగేష్ పరకాల లక్ష్మి నారాయణ గౌడ్, కొండ్ర అంజయ్య, కండే రవీందర్, నంద్రు మహేష్, గుండారపు శ్రీనివాస్,బిందె నాగభూషణం గౌడ్, గుండారపు వెంకన్న, అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, సభ్యులు గుడిసెల నంబయ్య, పూసాల వెంకటేష్, మేకల కార్తీక్, చంద్రగిరి శివప్రసాద్ సురేష్, రమేష్ అనిల్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.



యాసంగిలో పంటల మార్పిడికి రైతులు మొగ్గు చూపాలి

తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

వ్యవసాయ అధికారి బి. రామకృష్ణ

వాస్తవం : మద్దూరు

ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి బి. రామకృష్ణ సూచించారు. వరికి బదులుగా శనగ, కంది, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలు సాగు చేయాలని కోరారు.ప్రతి గ్రామంలో వరి సాగు విస్తీర్ణంలో కనీసం 25 శాతం భూమిని ప్రత్యామ్నాయ పంటలకు కేటాయించాలని తెలిపారు. రైతులు సాగు వివరాలను సంబంధిత ఏఈఓకు అందించి పంటల నమోదు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

వాస్తవం : బెజ్జంకి

సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ వెటర్నరీ కళాశాలలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ బెజ్జంకి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బోష ప్రజ్వేశ్ మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ వెటర్నరీ కళాశాలలో మహిళా విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచారానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. విద్యార్థినులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని, ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ కళాశాలల్లో మహిళా విద్యార్థినులకు భద్రత కల్పించాలని . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బెజ్జంకి మండల కమిటీ నాయకులు ప్రేమ్ , సాయి శివ , చరణ్ తేజ్ ,హర్షిత్ ,వరుణ్ , ఆసిఫ్ ,ఓంకార్ , సుశాంత్ ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు





మైలార్‌దేవ్‌పల్లిలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

నిర్వాహకుడితో సహా ఆరుగురు అరెస్ట్

రూ.9.30 లక్షల నగదు స్వాధీనం

వాస్తవం : రాజేంద్రనగర్

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్ రాజేంద్రనగర్ జోన్ బృందం, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈ దాడిలో రూ.9,30,620 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, ఆరు సెట్ల పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ రూ.9,90,620గా పోలీసులు వెల్లడించారు.టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...నవంబర్ 16వ తేదీ తెల్లవారుజామున విశ్వసనీయ సమాచారం మేరకు చంద్రాయణగుట్ట డివిజన్ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వట్టేపల్లి--గుంటల షాబాబా పహాడ్, నదీమ్ కాలనీలోని ప్లాట్ నంబర్లు 73, 74లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ సమయంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకోగా



, మరో ముగ్గురు పరారయ్యారు. ఈ వ్యవహారంలో ప్రధాన నిర్వాహకుడిగా ఖదీర్ ఖాన్ అలియాస్ సిక్కా ఖదీర్ వ్యవహరిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రతి ఆటపై కమిషన్ వసూలు చేస్తూ పేకాట నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. షీలా అనే మహిళ సహా నిర్వాహకురాలిగా వ్యవహరిస్తుంది. పేకాట స్థావరాన్ని బయటివారికి కనిపించకుండా ఉండేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్లాట్ల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారాల వద్ద కుక్కల కోసం ప్రత్యేక ఎన్‌క్లోజర్లు పెట్టారు. అంతేకాకుండా పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. స్థావరానికి వచ్చే మార్గాల్లో సమాచారమిచ్చే వ్యక్తులను నియమించుకున్నట్లు సమాచారం. పోలీసుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించి సమాచారం అందించేలా ఈ ఏర్పాట్లు చేసినట్లు విచారణలో తేలింది. అరెస్ట్ అయిన వారిలో ఖదీర్ ఖాన్ అలియాస్ సిక్కా ఖదీర్ (38), మోత్కూరి నర్సింహ (42), మహమ్మద్ అస్లాం (30), మహమ్మద్ జమీల్ (30), ఇన్నారెడ్డి (52), శేఖర్ బాబు (44) ఉన్నారు. కాగా షీలా, మీర్జా, యూసుఫ్ పరారీలో ఉన్నారు. ప్రధాన నిర్వాహకుడు ఖదీర్ ఖాన్‌పై గతంలోనూ పలు పోలీస్‌స్టేషన్లలో దొంగతనం, జూదం, ఇతర నేరాలకు సంబంధించి తొమ్మిది కేసులు నమోదైనట్లు ఇన్స్పెక్టర్ వెల్లడించారు.అరెస్టయిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ నేతృత్వంలో ఎస్ఐ అఖిల్, కానిస్టేబుల్ సతీష్ లాల్ యాదవ్, రవికుమార్ ఈ దాడులలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నష్టం చేస్తున్నది రేవంత్ రెడ్డేనా?



తుమ్మల సంచలన వ్యాఖ్యలు

తుమ్మల వ్యాఖ్యలను ఖండించిన రాజనాల శ్రీహరి

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపాయి.మంథనిలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ, గతంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీని అభివృద్ధి చేసినా ప్రజల్లో అసంతృప్తి కారణంగా అధికారం కోల్పోయారని అన్నారు. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొందని, ఎమ్మెల్యేల మనసులో ఉన్న మాటనే తాను చెబుతున్నానని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం 45 లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇచ్చిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, అధికారం కోల్పోయే పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు.తుమ్మల వ్యాఖ్యలపై గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్రంగా స్పందించారు. తుమ్మల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.తెలుగుదేశంలో మంత్రిగా, టీఆర్ఎస్ లో మంత్రిగా, ఇప్పుడు కాంగ్రెస్ లో మంత్రిగా పని చేసిన తుమ్మల, ఇప్పుడు మరో పార్టీలోకి వెళ్లే ఆలోచనతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమాలో పొరపాట్లకు తావు లేదు

ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమాబి కలెక్టర్ సత్య శారద

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా కవరేజీ లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు.రేషన్ కార్డు ఉన్న కుటుంబాల వివరాలు ప్రీ -ఫిల్డ్ ఫారమ్ లలో ఉంటాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీ



లించి నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను ప్రత్యేక ఫారమ్ ల ద్వారా సేకరించి అర్హత పరిశీలించిన తర్వాత నమోదు చేయాలని సూచించారు.ఆధార్ ఓటీపీ, బయోమెట్రిక్ ధ్రువీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి క్యాంపులో బయోమెట్రిక్ పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.బీమా పథకంలో నామినీ వివరాలు తప్పనిసరి అని, ఒకరి కంటే ఎక్కువ మందినినామినీలు గా పెడితే వాటాల మొత్తం 100 శాతం ఉండాలని, మైనర్లను నామినీలుగా పెడితే గార్డియన్ వివరాలు నమోదు చేయాలని చెప్పారు.ప్రజలు తమ ప్రాంతానికి కేటాయించిన ప్రత్యేక కౌంటర్లలోనే దరఖాస్తు చేసుకోవాలని, ఒకే కుటుంబం నుంచి వేర్వేరు చోట్ల దరఖాస్తులు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక జనాభా ఉన్న ప్రాంతాల్లో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.కౌంటర్లకు వచ్చే ప్రజలకు తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఫిర్యాదుల కోసం ప్రత్యేక రిజిస్టర్లు, గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, సీపీవో చంద్రకళ, డీపీవో కల్పన, డీసీఎస్వో కిష్టయ్య, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రంజిత్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కనుల పండువగా పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు





వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలు, భక్తులు బోనాలతో ప్రత్యేక ర్యాలీగా బయలుదేరి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం రాత్రి విద్యుత్ దీపాల వెలుగుల్లో కనుల పండువగా ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరగడంతో గౌడ సామాజిక వర్గంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. బుధవారం బంధుమిత్రులతో కలిసి ఓడిబియ్యం కార్యక్రమాలు, విందులు ఏర్పాటు చేసుకుంటున్నారు.బుధవారం జరిగే ఉత్సవాలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. ఎల్లమ్మ తల్లి సిద్ధోత్సవాలను భక్తులు, గౌడ సంఘం సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండటంతో ఎల్లారెడ్డిపేటలో పండుగ వాతావరణం నెలకొంది.

గాగిల్లాపూర్‌లో ఘనంగా డ్రై డే ఫ్రైడే

పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధుల నివారణ సాధ్యం

గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం

వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 8వ వార్డులో ఇంటింటికీ వెళ్లి పరిసరాలను



పరిశీలించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నీటి కుళాయిలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గుడిసె అరుణ, 8వ వార్డు సభ్యుడు బసవరాజ్ స్వామి, 9వ వార్డు సభ్యుడు ఏలూరు శివ, ఆశా కార్యకర్త బాబాయ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కుటుంబానికి అండగా రామగుండం ప్రెస్ క్లబ్

వీ.ఫైవ్ కరీంనగర్ బ్యూరో ఆవుల కృష్ణ సతీమణి ప్రణీత మృతికి నివాళి

కష్టకాలంలో జర్నలిస్టులంతా ఒకే కుటుంబంగా అండగా నిలవాలి

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలో జర్నలిస్టుల కుటుంబాలకు కష్టసమయాల్లో అండగా నిలవడమే సమతా ఫౌండేషన్, రామగుండం ప్రెస్ క్లబ్ లక్ష్యమని సమతా ఫౌండేషన్ చైర్మన్, రామగుండం ప్రెస్ క్లబ్ ముఖ్య నాయకులు డా. దుర్గం నగేష్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో అ



కాల మృతిచెందిన వీ5 కరీంనగర్ జిల్లా బ్యూరో, సీనియర్ జర్నలిస్ట్ ఆవుల కృష్ణ సతీమణి ప్రణీతకు మంగళవారం రామగుండం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా. దుర్గం నగేష్ మాట్లాడుతూ.. సుమారు 25 ఏళ్లుగా జర్నలిజం రంగంలో సేవలందిస్తున్న ఆవుల కృష్ణ కుటుంబానికి ప్రెస్ క్లబ్, సమతా ఫౌండేషన్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్టుల మధ్య పరస్పర ఐక్యత, ఆప్యాయత ఉండాలని, తోటి జర్నలిస్టుల కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు ఒకే కుటుంబంలా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సతీమణిని కోల్పోయిన కృష్ణ కుటుంబానికి మనోధైర్యం కలగాలని, ప్రణీత పిల్లల భవిష్యత్తు కోసం కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్యులు పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, కొండ్ర అంజయ్య, కండే రవీందర్, నంద్రు మహేష్, గుండారపు శ్రీనివాస్, గుడిసెల నంబయ్య, మేకల కార్తీక్, చంద్రగిరి శివప్రసాద్,తదితరులు పాల్గొనిప్రణీత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నరకయాతన అనుభవిస్తున్నా

నా బిడ్డకు సర్కారు ఉద్యోగం, నాకు మందులు ఇప్పించండి

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి వినతి

వాస్తవం : హుస్నాబాద్

సార్. నేను సర్పంచ్ గా ఉన్న టైంలో పోలీస్ ఇన్ ఫార్మర్ గా పనిచేస్తూ నక్సల్స్ సమాచారం ఇచ్చేవాడిని. ఇది గమనించి నక్సల్స్ నన్ను పట్టుకుని చేతులు కట్టేసి చిత్ర హింసలు పెట్టారు. నాపై కాల్పులు జరిపారు. నా నడుము విరిగింది. నడుము నుండి కింద కాళ్ల వరకు స్పర్శ కోల్పోయి నరక యాతన అనుభవిస్తున్నా. గత 33 ఏళ్లుగా చావలేక బతుకుతున్నా అంటూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం నందారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వద్ద గోడు వెళ్లబోసుకున్నాడు. భార్యను వెంట పెట్టుకుని ఆటోలో మంగళవారం ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన శ్రీనివాస్ రెడ్డి ఆటో నుండి దిగలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన కేంద్ర మంత్రి స్వయంగా ఆఫీస్ నుండి తానే బయటకు వచ్చి ఆటోలో ఉన్న శ్రీనివాస్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. 33 ఏళ్ల క్రితం నక్సల్స్ జరిపిన కాల్పులు, పెట్టిన చిత్ర హింసల వల్ల పూర్తిగా వికలాంగుడినై మంచానికే పరిమితమయ్యానని వాపోయారు. ఆనాడు నక్సల్స్ జరిపిన కాల్పుల మూలంగా ఇప్పటికీ బుల్లెట్ తనలోనే ఉందని, మల మూత్రాలు కూడా విసర్జించలేని దుస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం మందులతోనే గడపాలని డాక్టర్లు తేల్చారని, అయితే తన కుంటుబ పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎంఎస్సీ, బీఈడీ చేసిన తన కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగమిప్పించడంతోపాటు తాను బతికింత కాలం మందులు ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపిన అధ్యక్షుడు సయ్యద్ ఖయ్యూమ్




వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ జన్మదినోత్సవం మంగళవారం (17/11/2026). వారి జన్మ దినోత్సవ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్ (214), భరత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ ఖయ్యూమ్ భరత్ నగర్ కూడలిలో చిన్న స్టేజి వేసి, ప్రత్యేకంగా కేకు తెప్పించి వివిధ హోదాల నాయకుల, కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ జన్మ దినోత్సవ వేడుకలకు సయ్యద్ ఖయ్యూమ్ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా మాజీ జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ , బోరబండ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ బాబా ఫసీయుద్దీన్ పాల్గొని కేక్ ను కట్ చేసి ఖయ్యూమ్ కి తినిపించారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ సంక్షేమ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రెసిడెంట్ ఆనంద్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేష్ కసుల అన్నా, సలీం మరియు ఇతర కమ్యూనిటీ సభ్యులు హాజరయ్యారు.నవీన్ యాదవ్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యం, ఆనందంతో ఉండాలని, ప్రజలకు సేవ చేయడంలో నిరంతర విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాము.

రామోజీ ఎవరికి అదర్శం?

తమకు కొమ్ముకాసే మీడియాలకు సాగిలపడుతూ మీకు మేం..మాకు మీరు అనే తరహాలో జనాల సొమ్మును అప్పనంగా దోచుకుంటున్నారు.ప్రజాస్వామ్యానికి పట్టిన అతిపెద్ద చీడ ఇలాంటి జర్నలిజమే.ఈ చీడను పెంచిపోషిస్తూ తమకు తోచినట్లుగా జనం ఏమనుకున్నా పర్వాలేదు...తాము మాత్రం ఇలాంటి పత్రికాధిపతులను స్వాతంత్య్ర సమరయోధులుగా కీర్తిస్తూ వారి చరిత్రను పాఠ్యాంశాలుగా పెట్టాలని,రాష్ట్ర పండుగలుగా జరుపుకోవాలని వీలైతే భారత రత్నలు ఇవ్వాలంటూ వేదికల మీద డిమాండ్ చేస్తున్న నేతల తీరు సిగ్గుచేటు.





ఏపీ సీఎం చంద్రబాబుకా? యావత్ పాత్రికేయులకా?

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎందరో మహానుభావులు ఉండగా ఓ వ్యాపారి రామోజీరావు జన్మదినాన్ని రాష్ట్రం మొత్తం పండుగలా జరుపుకోవాలనే చంద్రబాబు నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా జనం మండిపడుతున్నారు. చంద్రబాబుకు ఇష్టమైన వ్యక్తి అయినంతమాత్రానా ఏకంగా ఓ వ్యాపారి జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు .అమరావతిలో మంగళవారం నిర్వహించిన రామోజీ రావు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హెూం మంత్రి అమిత్షాతోపాటు ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ రావు జీవితం అందరికీ ఆదర్శం అని తెలుగు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. చంద్రబాబు సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అసలు రామోజీ రావు తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవ ఎంటి? ఆయన జీవితం ఎవరికి ఆదర్శం? అనే ప్రశ్నలు ఇప్పుడు వస్తున్నాయి.

కె.ఆర్ ఉన్నమాట

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది.ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎందరో మహానుభావులు ఉండగా ఓ వ్యాపారి రామోజీరావు జన్మదినాన్ని రాష్ట్రం మొత్తం పండుగలా జరుపుకోవాలనే చంద్ర బాబు నిర్ణయంపై జనం మండిపడుతున్నారు. చంద్రబాబుకు ఇష్టమైన వ్యక్తి అయినంత మాత్రానా ఏకంగా ఓ వ్యాపారి జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.రామోజీ రావు తెలుగుజాతి కీర్తి అని తరతరాల ఆస్తి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రామోజీరావును కీర్తించారు. అమరావతిలో మంగళవారం నిర్వహించిన రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతోపాటు ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ రావు ఎవరికీ తలవంచలేదని,ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని తెలుగు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. చంద్రబాబు సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అసలు రామోజీ రావు తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవ ఎంటి? ఆయన జీవితం ఎవరికి ఆదర్శం? అనే ప్రశ్నలు ఇప్పుడు వస్తున్నాయి. రామోజీ రావు పత్రికా నిర్వహణలో వివిధ మార్గాల్లో విజయవంతం అయ్యారేమో కానీ ఆయన ఆదర్శనీయమైన పాత్రికేయాన్ని ఏమాత్రం చేపట్టలేదు. ఆయన కన్నా ఎందరో మహానుభావులు నీతివంతమైన జర్నలిజాన్ని కొనసాగించారు.రామోజీ రావు పాత్రికేయం ఏనాడూ నిష్పక్షపాత జర్నలిజాన్ని అక్షరీకరించలేదు.చంద్రబాబు వంటి నేతలను తన కనుసన్నల్లో ఉంచుకుని ఓ ప్రత్యర్థులపైన విష ప్రచారాన్ని కుమ్మరించారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.తన మాట వినలేదనే కారణంతో స్వర్గీయ ఎన్టీ రామారావును జనాల్లో దోషిగా అసభ్యకరంగా చిత్రీకరించి ఆయనని పదవి నుంచి దించివేశారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.ఇన్నేండ్లు ఓ వర్గానికి కొమ్ముకాస్తూ నిత్యం చంద్రబాబు భజన చేస్తూ వాస్తవాలను ఓ వైపు మాత్రమే చూపిస్తూ రామోజీ చేపట్టిన జర్నలిజం ఎవరి ఆదర్శమో చంద్రబాబు తెలపాల్సిన అవసరం ఉంది.తాము రాసిందే నిజం..తాము చూపిందే రాజ్యాంగం అనే తరహాలో పత్రికా సామ్రాజ్యాన్ని అడ్డుపెట్టుకుని ఓ కింగ్మేకర్గా ఏదిగిన రామోజీ ప్రస్థానం నీతి,నిజాయితీ,నిష్పక్షపాత పాత్రికేయం ఎన్నటికీ కాదు.ఆయన ఓ వ్యాపారి.పత్రికా రంగాన్ని కూడా ఆయన వ్యాపారంగానే చూశారు.ఏదీ ఉచితంగా ఏనాడూ ఇవ్వ లేదు.పైగా తన ఎదుగుదలకు ఉద్యోగుల శ్రమ దోపిడీ చేసుకున్నారు.తక్కువ వేతనాలకు ఎక్కువ శ్రమను దోపిడీ చేసుకుని పత్రికా సామ్రాజ్యాన్ని అడ్డుపెట్టుకుని తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నారు.మార్గదర్శి వ్యవహారంలో ఇప్పటికీ న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయి.రామోజీ ఫిలిం సిటీలో అసైన్డ్ భూములు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి రామోజీ రావు ఏపీ ముఖ్యమంత్రికి ఆదర్శనీయమేమో కావచ్చు కానీ ఆ అభిప్రాయం అందరి మీద రుద్దడం సరికాదు. వాస్తవానికి రామోజీ రావు తన రాతల్లో ఏనాడూ నిష్పక్షపాతంగా వ్యవహరించలేదు.తను కుక్కను చూపెట్టి ఇది నంది అంటే అందరూ నంది అని నమ్మేలా తన అక్షర ప్రయాణాన్ని కొనసాగించారు.తన మాట వినలేదని స్వర్గీయ నంద మూరి తారక రామారావును సీఎం కుర్చీ మీద దించడంలో ఇద్దరు పత్రికాధిపతుల పాత్రే ముఖ్యం అనే విమర్శలున్నాయి.రామారావు దగ్గర మెజార్టీ ఎమ్మెల్యేల బలం ఉన్నా ఆ సంఖ్యను తప్పుగా చూపెట్టి నాటి తెలుగుదేశం పార్టీ సంక్షోభంలో చంద్రబాబు వైపు ఎమ్మెల్యేలు వెళ్ళేలా తమ రాతలతో రామారావును కుట్ర పూరితంగా కుర్చీ మీద నుంచి దింపివేశారు. అలాంటి రామోజీ రావు అండదండలతో చంద్రబాబు ఇన్నేండ్లు తన అధికారాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు.మీడియా అండదండలతో దేశంలోనే ఎక్కువ కాలం ఓ రాజకీయ నాయకుడు అధికారాన్ని అనుభవించిన నేత ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమే.వాస్తవానికి మీడియా అధినేతలు పాలకులను తమ గుప్పిట్లో పెట్టుకుని దుర్మార్గాలు ఎలా చేయవచ్చో తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కొన్ని పత్రికల అధిపతులను చూస్తే అర్థమవుతుంది . ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమో ఓ మీడియా అధిపతి జయంతిని ఏకంగా రాష్ట్ర పండుగగా జరుపుకోవాలనే నిర్ణయం ప్రకటిస్తారు.మరో ముఖ్యమంత్రేమో ఇంకో మీడియా అధిపతి ముందట సాగిలపడుతూ పదేపదే ఆ మీడియా అధిపతి కార్యాలయాలకు వెళుతుంటారు.సదరు మీడియా అధిపతి కాలు మీద కాలు వేసుకుని కూర్చుంటే ఈ ముఖ్యమంత్రి మాత్రం చేతులు కట్టుకుని ఆయనకు వంగివంగి ఉంటారు. ఇదెక్కడి రాజకీయం..ఇదెక్కడి ఆదర్శనీయం.ఈ ఇద్దరు పత్రికాధిపతులు ఈ ఇరువురు ముఖ్య మంత్రులకు ఆదర్శనీయం కావచ్చు..కానీ జనాల అందరికీ వారు ఇద్దరు స్వాతంత్ర్య సమర యోధులనే తరహాలో నీతి వ్యాఖ్యలు భోదించడం సిగ్గుచేటు.వాస్తవానికి తెలుగు పాత్రికేయ రంగాన్ని భ్రష్టుపట్టించిన దౌర్భాగ్య జర్నలిజాన్ని కొనసాగించింది ఈనాడు అధినేత రామోజీరావు, ఆంధ్రజ్యోతి సంస్థల అధినేత వేమూరి రాధకృష్ణలే అనే వాదం బలంగా ఉంది. ఓ వర్గం కొమ్ముకాస్తూ నిత్యం తమకు నచ్చిన నేతను ఆకాశానికెత్తుతూ..గిట్టని వారిపై 365 రోజులు విషం కక్కడం ఏం జర్నలిజమో? వారిని ఎవరు ఆదర్శంగా తీసుకోవాలో చంద్రబాబు వంటి బడా నేతలు సమాధానం చెప్పాలి.మీడియా నిర్వహణ అనేది నూటికి నూరు శాతం నష్టాల రంగం. ఇలాంటి రంగంలో ఈనాడు,ఆంధ్రజ్యోతి సంస్థలు మాత్రమే లాభాల్లోకి ఎలా వచ్చాయి? వేలకోట్ల సామ్రాజ్యాలను ఎలా సృష్టించగలిగారు? రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ మాత్రం పత్రికలు నడిపేవారే లేరా? మరి వారెందుకు పత్రికా నిర్వహణలో నష్టాల్లో కూరుకుపోతున్నారు. వీటన్నింటికి సమాధానం చంద్రబాబు లాంటి నేతలు,కుహనా మేధావులు చెప్పాల్సిన అవసరం ఉంది.తాజాగా తెలంగాణలో ఈ సమూహానికే చెందిన ఓ మామూలు పాత్రికేయుడు వందల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి ఓ పత్రికను మార్కెట్లోకి తీసుకొస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.అసలు ఓ మామూలు వ్యక్తికి ఇంత పెట్టుబడి పెట్టే సామర్థ్యం ఎక్కడిది? అనే ప్రశ్న ఉంది.ఇంత సంపాదన ఎలా సాధ్యమైంది?అనేది అనుమానంగా ఉంది.గతంలో ఓ రాజకీయ ప్రముఖుడి వద్ద ఏదో సామాజిక మాధ్యమాల్లో ప్రమోషన్ పనిచేసుకుని నిజమైన కాంగ్రెస్ నాయకుల మీద తప్పుడు ప్రచారాలు చేపట్టి సదరు ముఖ్యనేత అండదండలతో అడ్డగోలుగా సంపాదించి నేడు ఓ పత్రికనే ఏకంగా వందల కోట్ల రూపాయాలతో మార్కెట్లోకి తెలంగాణ ముసుగేసుకుని తీసుకొస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరి ఇలాంటి వారిని ఏం చూసి ఆదర్శంగా తీసుకోవాలో అర్థం కాదు.తమకు కొమ్ముకాసే మీడియాలకు సాగిలపడుతూ మీకు మేం..మాకు మీరు అనే తరహాలో జనాల సొమ్మును అప్పనంగా దోచుకుంటున్నారు . ప్రజాస్వామ్యానికి పట్టిన అతిపెద్ద చీడ ఇలాంటి జర్నలిజమే.ఈ చీడను పెంచిపోషిస్తూ తమకు తోచినట్లుగా జనం ఏమనుకున్నా పర్వాలేదు... తాము మాత్రం ఇలాంటి పత్రికాధిపతులను స్వాతంత్య్ర సమరయోధులుగా కీర్తిస్తూ వారి చరిత్రను పాఠ్యాంశాలుగా పెట్టాలని,రాష్ట్ర పండుగలుగా జరుపుకోవాలని వీలైతే భారత రత్నలు ఇవ్వాలంటూ వేదికల మీద డిమాండ్ చేస్తున్న నేతల తీరు సిగ్గుచేటు.జర్నలిజం అంటే నీతి నిజాయితీలతో కూడిన ఓ మహోన్నతమైన వ్యవస్థ.అలాంటి పాత్రికేయ రంగంలో ఎందరో మహానుభావులు జనాల కోసం తమ అక్షరాలను సంధించి పాలకుల మెడలు వంచారు. తెలుగు జాతి పాత్రికేయ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారు.అలాంటి వారి మాటలు, రాతలు నిత్యం ఆదర్శమే.అంతేకాని నిష్పక్షపాత ముసుగేసుకుని నిత్యం ఓ వర్గాలకి కొమ్ము కాసేవారు ఎలా ఆదర్శనీయం అవుతారు.తాము రాయిని చూసి రత్నం అనుకుంటామని జనాలు కూడా అలానే అనుకోవాలని తమ అభిప్రాయాలను జనాల మీద బలవంతంగా రుద్దే పాత్రికేయ అధిపతుల జీవితం చంద్రబాబు వంటి నేతలకు ఇంపుగా ఉంటుందేమో కానీ మొత్తం ప్రజలకు కాదని తెలుసుకోలేకపోవడం విడ్డూరంగా ఉంది.రామోజీ రావు మంచి వ్యాపారి..కాదనలేం.ఆయన ఎదుగుదల మీద బిజినెస్ స్కూల్ విద్యార్థులకు పాఠాలు చెబితే ఎలాంటి అభ్యంతరం లేదు..కానీ యావత్ తెలుగువారే ఆయనను చూసి నేర్చుకోవాలంటే పూర్తిగా అభ్యంతరకరమే.ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన పనే రేపు తెలంగాణలో కూడా ఇంకొకరు చేసినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు.ఎందుకంటే ఇలాంటి మీడియాధిపతుల ముందు హెూదాలు మరిచి సాగిలపడే దృశ్యాలు తెలంగాణలో కూడా బాగానే కన్పిస్తూనే ఉన్నాయి కాబట్టి.

.....

మానసాని కృష్ణా రెడ్డి
9618616110
8074124190

.....

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వారి ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

చెన్నూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి

మంత్రి వివేక్ వెంకటస్వామి

వాస్తవం : చెన్నూర్ ఆర్సీ



చెన్నూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల బాలాజీ గార్డెన్స్‌లో కోటపల్లి, చెన్నూర్ మండలాలు, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, చెన్నూర్, కోటపల్లి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అజ్మత్ అలీ, నాగేశ్వర రెడ్డి, చెన్నూర్ డి.టి. సనత్, అధికారులతో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టి, నేడు చెన్నూర్ అర్బన్ పరిధిలో 509 మంది, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో 257 మంది, కోటపల్లి మండల పరిధిలో 457 మంది కలిపి మొత్తం 1 వేయి 223 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేసి, పేదలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కోటపల్లి మండలంలో పలువురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేని పరిస్థితి ఉందని, నిజమైన నిరుపేదలకు ఇండ్ల నిర్మాణంలో సహకారం అందించేలా అధికారులు, కాంట్రాక్టర్ల సహకారంతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గంలోని కొండ పోశమ్మ ఆలయానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఆలయ పరిసరాలలో 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, భక్తుల కోసం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, 3, 4 నెలలలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, సంబంధిత పనులు త్వరలో వేగవంతం కానున్నాయని తెలిపారు. కొండపోశమ్మ ఆలయం, శివాలయం, జైపూర్ క్రోకడైల్ పార్క్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ చెన్నూర్‌ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరయ్యాయని, హామ్ రోడ్లకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.83 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.63 కోట్లు మంజూర య్యాయని వివరించారు. చెన్నూర్ పట్టణంలో అమృత్ పథకం క్రింద ఇంటింటికీ త్రాగునీటి సరఫరా పనులకు 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లిలో 40 కోట్ల రూపాయలు, మందమర్రిలో 30 కోట్ల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జోడువాగు రహదారి అభివృద్ధికి 100 కోట్ల రూపాయలతో కొత్త రహదారి మంజూరైందని, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో ప్రమాదాలకు కారణమవుతున్న రహదారిపై మరమ్మతుల కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణకు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించి స్థలాలు వదులుకోవడం అభినందనీయమని, వారి సహకారంతో చేపట్టిన రోడ్డు పనులను 2 నెలలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోటపల్లి నుంచి చెన్నూర్, మంచిర్యాల వైపు వెళ్లే ప్రజలకు సౌకర్యంగా 1.60 కోట్ల రూపాయలతో రహదారి పనులు పూర్తి చేశామని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గతంలో కాకా వెంకటస్వామి, జి.వినోద్ కుమార్ ల కృషితో 850 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటైందని, ప్రస్తుతం అదనంగా 1 వేయి 250 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయని, వచ్చే ఏడాదిలో పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ పరిధిలో కొత్త బొగ్గు గనిని మంజూరు చేయించామని, అటవీ అనుమతులు పూర్తయిన అనంతరం 6 నెలలలో గని ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయించామని, అవసరమైన అదనపు ఒక ఎకరం స్థలాన్ని కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలతో, ఇంటర్మీడియట్ కళాశాలలో 1.40 కోట్ల రూపాయలతో మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ 3 బదిలీలలో పని చేస్తుందని, గతంలో డయాలసిస్ కోసం మంచిర్యాలకు వెళ్లవలసి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగానే సేవలు అందుతున్నాయని తెలిపారు. కొత్త ఆసుపత్రిలో కార్డియాలజీ యూనిట్, అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, 100 పడకల ఆసుపత్రిలో 20 మంది వైద్యులతో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సోమన్‌పల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, క్రీడలు, ఇతర సదుపాయాలతో సమీకృత పాఠశాలను నిర్మిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం కోసం



వచ్చే వారంలో చెన్నూరులో ఆర్ టి సి బస్ డిపో ఏర్పాటు చేయడం జరుగుతుంది, డిపో ద్వారా సుమారు 68 బస్సులు అందుబాటులోకి వస్తాయని, మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కాళేశ్వరం, దుగ్నేపల్లి, కర్రగుట్టపల్లి తదితర ప్రాంతాలకు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 800 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్కో గ్రామానికి 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయల వరకు పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి అదనంగా 20 లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు అభివృద్ధి పనులు మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు అల్పాహార పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా చేపట్టనున్నారని తెలిపారు..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా చేయూత పింఛన్ల దరఖాస్తులు పునఃపరిశీలనకు వెళ్లాయని, ఆస్తులు, భూములు, విద్యుత్ వినియోగం తదితర వివరాలపై సందేహాలు ఉన్నవారిని క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరం ధ్రువపత్రాల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగుల కోసం నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న అర్హులకు నిబంధనల ప్రకారం పింఛన్ అందుతుందని తెలిపారు. ఎవరైనా అర్హులు శిబిరాలకు హాజరుకాకపోయినా, ధ్రువపత్రాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలి

రైతులు, ప్రజలను సత్వరం ఆదుకోవాలి
ఎకరాకు 10 వేల పరిహారం ఇవ్వాలి
వడ్ల కొనుగోలుపై విధివిధానాలు ఖరారు చేయాలి : హరీశ్‌రావు
సంగారెడ్డి జిల్లా నిజాంపేట్‌లో కొనుగోలు కేంద్రాల సందర్శన

నారాయణఖేడ్, నవంబర్ 17:



కరువు నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పక్కనున్న మహారాష్ట్ర, కర్ణాటకలో కరువు పీడిత రైతులకు ఎకరానికి రూ. 5 వేల చొప్పున సహాయం అందిస్తున్నారని, ఇక్కడ మాత్రం రేవంత్ సర్కార్ ఇప్పటికీ పంట నష్టం అంచనా కూడా పూర్తి చేయలేదని విమర్శించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం వడగండ్ల వాన, తుపాన్ సందర్భాల్లో పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10 వేల చొప్పున సహాయం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. వడ్ల కొనుగోలుపై ప్రభుత్వం ఎటువంటి విధివిధానాలను ఖరారు చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను అరిగోస పెడుతుందని దుయ్యబట్టారు. వెంటనే సన్నాలకు బోనస్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతుల్లో భరోసా నింపేందుకు వెంటనే రైతు బంధును విడుదల చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల కుటుంబాలకు ఇవ్వాల్సిన రైతుబీమా మొత్తాన్ని ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ బీమా పేరిట రేవంత్ ప్రభుత్వం తెస్తున్న కొత్త బీమా పథకం సహేతుకంగా లేదని తెలిపారు. రైతుబీమా ద్వారా తమ ప్రభుత్వం కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ బీమాను అమలు చేయగా, ఇందిరమ్మ బీమా ద్వారా కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వర్తింపజేయడం సరికాదని అన్నారు. ఎగొట్టే పథకాలకు మాత్రమే ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీ పేర్లు పెడుతున్న రేవంత్‌రెడ్డి ఆయా పథకాలకు తన పేరు పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. నిజాంసాగర్, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా రివర్స్ పంపింగ్ చేసి సింగూర్‌లో నీటిని నింపితే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అనంతరం హరీశ్‌రావు నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట్‌లోని శ్రీలక్ష్మీ అనంతశయనస్వామి ఆలయం ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణఖేడ్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాములు చిస్తీని కలిసి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నారాయణఖేడ్, అందోల్ మాజీ ఎమ్మెల్యేలు మహారెడ్డి భూపాల్‌రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పస్తాలలో
ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఛైర్పర్సన్ యెల్సోజు చామంతి నరేష్



వాస్తవం : తిరుమలగిరి :

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని నాగారం మండలం పస్తాల గ్రామంలో మంగళవారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యేల్సోజు చామంతి నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కాంగ్రెసు ప్రభుత్వ మద్దతు ధరతోపాటు రైతు ప్రభుత్వం సన్నాలకు ఐదు వందల రూపాయల బోనస్ కల్పించిన ఏకైక ప్రభుత్వమని చైర్పర్ ఎల్సోజు చామంతి నరేష్ కొనియాడారు.ఎల్ నినో ప్రభావం ఉన్నందున వ్యవసాయశాఖ సూచనలు పాటించి ఆరు తడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని ఛైర్పర్సన్ యెల్సోజు చామంతి నరేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పానుగంటి నరసింహా రెడ్డి,నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నబోయిన వెంకటబిక్షం, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీడైరెక్టర్ కడెం అంజయ్య,వ్యవసాయశాఖ అధికారులు,ఏపీఎం మహిళా సంఘనాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY

పో రెడ్డి సందీప్ రెడ్డి జ్ఞాపకార్థం నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని పోరెడ్డిగూడెం గ్రామంలో పోరెడ్డి సందీప్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన జన్మదిన సందర్భంగా నూతన వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులందరికీ అనుకూలంగా ప్రారంభించారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ జూలకంటి లలిత సైదిరెడ్డి మరియు బట్టు అర్జున్ రెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గుండెపోటుకు గురైన కార్మిక నాయకుడు గుంపుల రవికి పరామర్శ



వాస్తవం : రామగిరి

ఇటీవల గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం కమాన్‌పూర్ మండల అధ్యక్షులు గుంపుల రవిని ఆ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. రవి నివాసానికి వెళ్లిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని,ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, కుమ్మం లక్ష్మీనారాయణ,బైరి శంకర్, ఇటికాల సుధాకర్,మామిడి కుమార్,గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రంను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి జిల్లా కార్యవర్గం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి



వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బి.ఎన్.ఆర్.కె.ఎస్.) రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం తెలిపారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన దరిపల్లి చంద్రంను భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి, ఉపాధ్యక్షుడు తిరునహరి రాజు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఆయన కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా కార్మికులకు కలుగుతున్న ప్రయోజనాలపై రాష్ట్ర అధ్యక్షుడితో స్వామి చర్చించారు.అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. దీనిపై స్పందించిన దరిపల్లి చంద్రం మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా నవంబర్ 26న పెద్దపల్లికి విచ్చేయనున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో కార్మిక సంఘం నాయకులు, భవన నిర్మాణ కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి శంకర్, కార్యదర్శి కుమ్మం లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శి ఇటిక్యాల సుధాకర్,కార్యవర్గ సభ్యులు మల్యాల రాజయ్య, రాచర్ల చంద్రమౌళి, గడ్డం శంకర్,మామిడి కుమార్,మోత్కూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
JOURNALISTS SANKSHEMA SANGAM
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

janodaya
జనోదయ
RNI No - APTEL/2022/81596
తెలుగు దినపత్రిక
సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణారెడ్డి
సంపాదకత్వంలో నిత్యనూతనంగా వెలువడుతున్న
ప్రింట్ పత్రిక
'జనోదయ' తెలుగు దినపత్రికకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో
మండల, నియోజకవర్గ, జిల్లా విలేకర్లు కావలెను.
సంప్రదించండి | 8074124190 | 9618616110